క్లుప్తంగా

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న మీసాల వెంకటరమణ

జి.సిగడాం: మండలంలో మధుపాం గ్రామానికి చెందిన జాకి ఆదినారాయణ ఇటీవల వెన్నెముక సమస్యతో బాధపడటంతో ఆస్పత్రిలో చికిత్స చేయించారు. ఇందుకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.2 లక్షల 50 వేలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ చెక్కును గురువారం మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, సచివాలయం కన్వీనర్ నల్లి తవిటినాయుడు చేతుల మీదుగా ఆదినారాయణకు అందించారు.కార్యక్రమంలో నాయకులు జాకీ రామారావు, వలంటీర్లు పాల్గొన్నారు.

విశ్వశాంతికి మార్గదర్శి ఏసు



బిషప్ కుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: ఏసుక్రీస్తు మార్గం విశ్వశాంతికి మార్గమని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నాయకుడు బిషప్ రెవ. డా.డీఎస్‌వీఎస్ కుమార్ అన్నారు. అరసవల్లిలోని ఎకలేకటోస్ చర్చి మొదటి ఆరాధన వేడుక ఎలోహిమ్ గాస్పెల్ టీమ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్‌కుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ జె.కృపానందం, మండ ఇలీషా, బవిరి రమణ మాస్టర్, ఉమా, డాక్టర్ జాన్‌జీవన్, పాస్టర్ ఎస్.సురేష్ ఐజక్, పాస్టర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

జి.సిగడాం: మండలంలోని చంద్రయ్యపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పని చేసి బదిలీపై వెళ్లిన మక్క గంగేశ్వరిని సర్పంచ్ బొల్లా లక్ష్మి భవాని, వైఎస్సార్‌సీపీ నాయకులు బొల్లా జనార్దనరావు సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి అందించిన సేవలను కొనియాడారు. ఆమెతో పాటు బదిలీపై వెళ్లిన ఉరిటి సతీష్ పట్నాయక్, పందిరి కోటేశ్వరరావు, కుప్పిలి పద్మావతిలను కూడా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బస్వా రమేష్, ఉపాధ్యాయులు పేకల రమేష్, వల్లూరు రమణ, లింగరాజు, దామోదరరావు, నాయకులు గోవిందరావు, కర్రి జ్యోతి పాల్గొన్నారు.


బాలిక చికిత్సకు సాయం



రూ.50 వేలు అందిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: తమ్మినాయుడుపేట గ్రామానికి చెందిన చాట్ల పునర్నివి అనే బాలిక తలసీమియా వ్యాధితో చికిత్స పొందుతోంది. వైద్య ఖర్చుల కోసం అదే గ్రామానికి చెందిన లవ్ అండ్ కేర్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ యండ హైమావతి, కూర్మారావు దంపతులు రూ.50 వేల సాయం అందజేశారు. ఈమె అత్తయ్య యండ చంద్రావతి చేతుల మీదిగా గురువారం నగదును అందజేశారు.

సాయినాథునికి క్షీరాభిషేకాలు



సాయిబాబా

శ్రీకాకుళం కల్చరల్: ఏపీహెచ్‌బీ కాలనీలో షిరిడీ సాయి ఆధ్యాత్మిక ధ్యాన మందిరంలో గురువారం ఉదయం కాగడ హారతి, మొదటి పూజ నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీనివాసశర్మ నేతృత్వంలో స్వామికి క్షీరాభిషేకాలు చేశారు.

ఉమాకవికి వందేభారతం ప్రశంసాపత్రం

శ్రీకాకుళం కల్చరల్: సాహితీ చైతన్య కిరణాలు, బాల కథానిలయం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భోగెల ఉమామహేశ్వరరావుకు హిందూ భారతి జాతీయ సాహిత్య వేదిక అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ నిర్వహించిన వందే భారత్ అంతర్జాల కవితోత్సవంలో ప్రశంసాపత్రం లభించింది. జైభారత్, వందనం భారతి అనే కవితలు చదివినందుకు ఈ ప్రశంసాపత్రం అందించారు. ఈయనతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడే పాలక దేవానంద్‌కు కూడా ప్రశంసాపత్రం లభించింది. వీరిని సాహితీ సభ్యులు కిరణ్, బాలకృష్ణ, రెడ్డి పద్మావతి, పి.వి.దుర్గాప్రసాద్, చాట శ్రీనివాస్ అభినందించారు.

ప్రజల మేలుకే 'జగనన్న సురక్ష'



లావేరు: వెంకటాపురంలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు:

ప్రజలకు మరింత మేలు చేయాలన్న ఉద్దేశంతోనే సీఎం జగన్‌మోహనరెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. లావేరు మండలం వెంకటాపురం సచివాలయం పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె. సురేష్‌కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, లావేరు పీఏసీఎస్ అధ్యక్షుడు భూరాడ చిన్నారావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, వెంకటాపురం, అప్పాపురం పంచాయతీల సర్పంచ్‌లు బొంతు అరుణ, జగ్గురోతు నాగరత్నం, రణస్థలం ఎఫ్‌ఎస్‌సీఎస్ మాజీ అధ్యక్షుడు బొంతు సూర్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ మూర్తి, ఎంఈఓ ఎల్.ఈశ్వరరావు, నాయకులు బొంతు ఎల్లంనాయుడు, జగ్గురోతు సత్యనారాయణ, లింగాలవలస మాజీ సర్పంచ్ వాళ్లే దాలినాయుడు, పంచాయతీ కార్యదర్శి జి.కె.రామక్రిష్ణ, వీఆర్వో రాంబాబు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

రణస్థలం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే



ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ చిరంజీవి



రణస్థలం: పాతర్లపల్లిలో ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే

గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం పాతర్లపల్లి గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.దుర్గారావు, తహసీల్దార్ సనపల కిరణ్ కుమార్, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, మహంతయ్య, లొలుగు కృష్ణ, ముఠామేస్త్రి, జగ్గురోతు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని సింగుపురం, కరజాడ గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, ఎంపీపీ అంబటి నిర్మల, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని ముద్దాడ, డి.మత్స్యలేశం, అల్లినగరం గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితులు మురళీధర్‌బాబా, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, జేసీఎస్ ఇన్‌చార్జి ముగి శ్రీరాములు, సర్పంచ్‌లు ముద్దాడ శంకరరావు, మణి, ఈక్షిత, ఎంపీటీసీ స్వాతి, నాయకులు బెండు రామారావు, వలసమ్మ తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం: ఎండువ గ్రామంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల ప్రత్యేకాధికారి బి.వి.ప్రసాదరావు, ఎంపీడీఓ నిశ్చల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, డీటీ ఎస్.నిర్మల, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, ఏర్నేన ప్రకాశరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వాన ప్రమీల, వాన వెంకటరమణ, సర్పంచ్ అల్లు జోగినాయుడు, నాయకులు కింజరాపు మల్లేశ్వరరావు, కోటేశ్వరరావు, కార్యదర్శులు ఎర్నేన జ్యోతి శ్రీనివాస్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



జి.సిగడాం: ఎండువలో ధ్రువపత్రాలను అందిస్తున్న నాయకులు



శ్రీకాకుళం రూరల్: ధ్రువీకరణపత్రం అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

• ఇళ్ల పట్టాల పంపిణీ



రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు గురువారం పెదపాడులోని తన క్యాంప్ కార్యాలయంలో తొమ్మిదో డివిజన్ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సాధు వైకుంఠరావు, చల్లా శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎన్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. – శ్రీకాకుళం రూరల్

రైతు సంక్షేమమే ధ్యేయం



సేతుభీమవరంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా సంపూర్ణ సేవలు అందిస్తున్నట్లు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం సేతుభీమవరంలో రూ.22 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్ని లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, జి.సిగడాం, లావేరు మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితులు మీసాల వెంకటరమణ, రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు కాయల రమణ, మీసాల సీతంనాయుడు, జేసీఎస్ కన్వీనర్లు డోల వెంకటరమణ, మీసాల శ్రీనివాసరావు, సర్పంచ్ తొత్తడి రామారావు, ఎంపీటీసీ సభ్యులు కుదిరెళ్ల గోవిందరావు, మీసాల దానకర్ణ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, పీఏసీఎస్ చైర్మన్లు ఏర్నేన ప్రకాశరావు, పల్లేటి సన్యాసిరావు, పైల త్రినాథరావు, లావేరు వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, నాయకులు బొంతు సూర్యనారాయణ, బొల్లి రమణ, నాగవరపు సాయి, పైల ఆదినారాయణ, కుదిరెళ్ల వెంకటరావు, పోకతోక రాంబాబు, ఇప్పిలి త్రినాథరావు, ఎం.కనకారావు, కొనగింజి లక్ష్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల నిరసన



ఎచ్చెర్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్‌ఏల దీక్ష

ఎచ్చెర్ల క్యాంపస్/రణస్థలం/గార: తాత్కాలిక పద్ధతిలో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని, పేస్కేలు అమలు చేయాలని, నామినీలుగా పని చేస్తున్న వారిని గుర్తించాలని, అర్హులైన వారికి వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలని, డీఏ తిరిగి చెల్లించాలని, వీఆర్‌ఏ మరణిస్తే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎచ్చెర్ల, రణస్థలం, గార తహశీల్దార్ కార్యాలయాల వద్ద వీఆర్‌ఏలు నిరసనకు దిగారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనల్లో భాగంగా రెండు రోజుల పాటు దీక్ష చేపడతామని వారు ప్రకటించారు.

ఇంటింటా ఓటరు సర్వేకు సహకరించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎచ్చెర్ల అసెంబ్లీ ఓటర్ల నమోదు అధికారి మురళీకృష్ణ

రణస్థలం: ఇంటింటా ఓటర్ సర్వే కార్యక్రమంలో అన్ని పార్టీల బూత్ కమిటీ ఏజెంట్లు భాగస్వామ్యం కావాలని ఎచ్చెర్ల నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.మురళీకృష్ణ కోరారు. రణస్థలం తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం నేటి నుంచి వచ్చే నెల 20 వరకు జరిగే ఇంటింటా ఓటర్ సర్వేలో ఏజెంట్లు పాల్గొంటే సమగ్ర ఓటర్లు జాబితా సిద్ధం అవుతుందని చెప్పారు. ఒక కుటుంబానికి ఒకే ఇంటి నంబర్ ఉండేలా బీఎల్వోలకి ఇచ్చిన యాప్‌లో నమోదు చేస్తారని, మరణాలు, రెండేసి ఓట్లు ఉంటే తొలగిస్తామని తెలిపారు. గ్రామసభ నిర్వహించి ఓటర్లు జాబితా చేర్పులు మార్పులు చేపడతామన్నారు. వలస ఓటర్ అభిప్రాయం ప్రకారం ఎక్కడ కావాలంటే అక్కడే ఓటు హక్కు ఉండేలా చూస్తామన్నారు. సర్వేలో ఎక్కడైన వలంటీర్లు పాల్గొన్నట్లు ఫిర్యాదు వస్తే సంబంధిత వీఆర్వోపై తక్షణ చర్యలు ఉంటాయని చెప్పారు. సమావేశంలో తహసీల్దార్లు సనపల కిరణ్‌కుమార్, దిలీప్ చక్రవర్తి, టి.సత్యనారాయణ, పప్పల వేణుగోపాల్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాస్, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో గడపగడపలో సంతోషం



కొవ్వాడలో మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో గడపగడపలోనూ ప్రజల ముఖాల్లో సంతోషం వ్యక్తమవుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. కొవ్వాడ మత్స్యలేశంలో గురువారం గడపగడపకు–మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వీధి కాలువలు నిర్మించాలని, మత్స్యకార భరోసా రూ. 10వేలు చాలామందికి అందలేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత మత్స్యశాఖ అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అణువిద్యుత్ పరిహార సమస్యలు, విద్యుత్ సమస్య అధికంగా ఉన్నట్లు విన్నవించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు లంకలపల్లి ప్రసాద్, మైలపల్లి కామరాజు, రాయపురెడ్డి భుజంగరావు, చిల్ల వెంకటరెడ్డి, బడి రాంబాబు, మహంతి చినరామినాయుడు, గొర్లె అప్పలనర్సునాయుడు, కిల్లారి రమణ, గొర్లె తిరుపతినాయుడు, మండల మహిళా అధ్యక్షురాలు గురాన మానస, కొవ్వాడ నాయకులు అల్లిపల్లి రాముడు, మైలపల్లి పట్టయ్య, అల్లిపల్లి సత్తిరాజు, జగ్గులు, గురువులు, చీకటి నర్సింహమూర్తి, అల్లిపల్లి అప్పన్న, దుమ్ము శ్రీధర్, బర్రి పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

40 లక్షలు మొక్కలు నాటడమే లక్ష్యం



మొక్కలు నాటుతున్న సత్యసాయి సేవాసంస్థ ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో 40 లక్షలు మొక్కలు నాటడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సత్యసాయి సేవాసంస్థల అధ్యక్షుడు రఘుపాత్రుని లక్ష్మణరావు అన్నారు. ఎచ్చెర్ల మండలం సంతసీతారాంపురంలోని స్కై వ్యవసాయ కళాశాలలో గురువారం వెయ్యి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోంపేట మండలం సన్యాసిపుట్టుగ గ్రామంలో 760 మొక్కలు నాటినట్లు తెలిపారు. రైతులు ముందుకు వచ్చి ఎకరాకు మించి స్థలం అప్పగిస్తే మొక్కలు నాటి అభివృద్ధి చేస్తామని చెప్పారు. రైతులు ఫలసాయం పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యడు వై.లింగరాజు, సత్యసాయి సంస్థ ప్రతినిధులు, కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మంగయ్యనాయుడు మృతికి సంతాపం



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

లావేరు: మురపాక గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, రిటైర్డు హెచ్‌ఎం తేనేల మంగయ్యనాయుడు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం అర్ధరాత్రి తన స్వగృహం వద్ద మృతి చెందారు. ఈయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. టీడీపీకు కంచుకోటగా ఉండే మురపాక పంచాయతీలో సర్పంచ్, రెండు ఎంపీటీసీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీఅభ్యర్థులు గెలవడంలో మంగయ్యనాయుడు కీలక పాత్ర పోషించారు. ఈయన మృతి పట్ల గురువారం వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయి కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు.

అమృత్ చెరువులను ఆదర్శంగా తీర్చిదిద్దాలి



బొంతలకోడూరులో చెరువు పరిశీలిస్తున్న పీఆర్‌డీ డిప్యూటీ కమిషనర్ జ్యోతి

ఎచ్చెర్ల క్యాంపస్ : అమృత్ సరోవర్ చెరువులను ఆదర్శంగా తీర్చిదిద్దాలని పీఆర్‌డీ డిప్యూటీ కమిషనర్ ఎ.జ్యోతి అన్నారు. బొంతలకోడూరులో ఉపాధి హామీ పథకంలో అభివృద్ధి చేసిన అమృత్ సరోవర్ (మార్కండేయ కోనేరు) చెరువును గురువారం పరిశీలించారు. ఈ చెరువు వద్ద రూ.10 లక్షలతో మట్టి పనిచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం పనులు త్వరితగతిన పూర్తి చేసి చెరువు గట్లపై మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ చిట్టిరాజు, ఏపీవో శోభాదేవి, సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీ మాదుగుల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



బాలికలతో కలిసి భోజనాలు చేస్తున్న కోఆర్డినేటర్ జనార్దనరావు

లావేరు: మురపాక పీబీనగర్ కాలనీలోని కేజీబీవీని గురువారం సమగ్ర శిక్ష ఏఎల్‌ఎస్ జిల్లా కోఆర్డినేటర్ జనార్దనరావు సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. 10వ తరగతి బాలికలతో మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం మురపాక, పీబీ నగర్ కాలనీ, నక్కపేట గ్రామాల్లో పర్యటించి ప్రత్యేక అవసరాల పిల్లలు గుర్తింపు సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ బి.సుధ, సీఆర్‌పీ వి.గోవిందరావు, ఐఈఆర్‌టీ బోజిరాజు పాల్గొన్నారు.

విద్యార్థినుల భవిష్యత్‌కు భరోసా



ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసిన గీతాశ్రీకాంత్

శ్రీకాకుళం అర్బన్: విద్యార్థినుల భవిష్యత్తుకు భరోసాగా రోటరీ క్లబ్ శ్రీకాకుళం ఉంటుందని క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ యార్లగడ్డ గీతా శ్రీకాంత్ అన్నారు. శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కె.సూర్యచంద్రరావును రోటరీ క్లబ్ శ్రీకాకుళం అధ్యక్షురాలు, మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యురాలు గీతా శ్రీకాంత్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులకు మహిళా సాధికారత, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంతో పాటు నైపుణ్యతలను మెరుగుపరిచేలా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.

సృజనాత్మకతకు క్రీడలు దోహదం



విజేతలతో సీఐ సన్యాసినాయుడు, క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు క్రీడలు దోహదపడతాయని శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐ ఎల్.సన్యాసినాయుడు అన్నారు. అంతర్జాతీయ చదరంగం దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం చెస్ అకాడమీలో రెండు రోజుల చదరంగం పోటీలు నిర్వహించారు. విజేతలకు గురువారం లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ అధ్యక్షతన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, జోన్ చైర్‌పర్సన్ డాక్టర్ బాడాన దేవభూషణరావు, సెక్రటరీ టి.రాంగోపాల్, కోశాధికారి శిల్లా మణి, ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి, పారిశ్రామికవేత్త అంధవరపు సంతోష్, చెస్ అకాడమీ నిర్వాహకులు బేరి చిన్నారావు, క్లబ్ సభ్యులు సీపాన రమేష్‌కుమార్, వైశ్యరాజు రాజు, కోట భూపతినాయుడు, రామ్మోహన్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



భోజనం పరిశీలిస్తున్న ఎంపీడీఓ

రణస్థలం: విద్యార్థులకు నాణ్యత కలిగిన భోజనం పెట్టాలని ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి అన్నారు. పాతర్లపల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్నం భోజనాన్ని గురువారం పరిశీలించారు. ఏఓ వి.ధనుంజయరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.